# కర్నూలు । నంద్యాల వార్త

29 అక్టోబర్ 2025 బుధవారం పేజీలు 4


## ప్రభుత్వం అందిస్తున్న సేవలు పారదర్శకంగా ప్రజలకు అందాలి : కలెక్టర్ డా.ఏ.సిరి

**పత్తికొండ,అక్టోబరు 28,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు పారదర్శకంగా ప్రజలకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి అన్నారు. మంగళవారం నియోజకవర్గం కేంద్రమైన పత్తికొండలోని 3వ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలను త్వరితగతిన పరిష్కారించేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లబ్ధి చేకూరేలా భాధ్యతతో వ్యవహారించాలన్నారు. సచివాలయ రికార్డులు, ఫైల్ నిర్వహాణ, అబ్దిదారుల రిజిష్టర్లను కలెక్టర్ పరివీలించారు. డిజిటల్ రికార్డులను సమయానుకూలంగా అప్‌డేట్ చేయాలని, సచివాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న ప్రజా సేవల అమలు, వివిధ సంక్షేమ పథకాలు మలు, పారిశుధ్యం పనులు, త్రాగునీటి హౌసింగ్ పురోగతి, ఈ క్రాప్ పంట నమోదు అంశాలపై కలెక్టర్ సిబ్బందిని ఆరా తీశారు.ఆటో డ్రైవర్ సేవ పథకం కింద 21 మందికి లబ్ది చేకూరిందని, తల్లికి వందనం పథక ం ద్వారా 928 మంది ఖాతాలలో నగదు జమచేయడం అయిందని, దీపం-2 కింద పెండింగ్‌లో ఉన్న ఈ కేవైసి పనులు పూర్తి చేశామని సచివాలయ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, తహాసిల్దార్ హుస్సేన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావం.. ప్రజలు అప్రమత్తంగాఉండాలి

**నంద్యాల, అక్టోబరు28, ప్రభాతవార్తప్రతినిధి :**



బంగాళాఖాతములో ఏర్పడిన అల్పపీడన ప్రభావ ముతో మొంథా తుపాన్ అలజడి సృష్టిస్తుం దని అందుకు ప్రజలు అప్రత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు రాజకుమారి హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు రావద్దని కోరారు. నంద్యాల జిల్లావ్యాప్తంగా సరాసిరి సగటు వర్షపాతము మూడు సెంటీ మీటర్లు నమోదు అయిందని కలెక్టరు చెప్పారు. అత్యధిక ముగా రుద్రవరము మండలంలోఇర 5సెంటీమీటర్లు నంద్యాల అర్బన్‌లో నాల్గు సెంటీమీటర్లు నంద్యాల అర్బన్‌లో 4.శిరువెళ్ల గోస్పాడు, శ్రీశైలం నంద్యాల రూరల్ అళ్లగడ్డ, మహానంది కోవెలకుంట్ల, చాగలమర్రి అత్మకూరు మండలాల్లో మూడు సెంటీమీటర్లువర్షము నమోదు అయింది. తుపాన్ ప్రబావము కారణంగా వర్షాలు మరో 3రోజులు కొనసాగే అవకాశము ఉందని ప్రజలు భద్రాతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టరు చెప్పారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయకు రావద్దు విద్యుత్ స్థంబాలు తెగిన విద్యుత్ తీగలు వాగులు వంకాలు చెరువులు కెనాల్లు వంటి ప్రమదాకర ప్రదేశాలకు వెళ్లరాదన్నారు. మట్టి మిద్దె లల్లో నివాసము ఉండరాదని సురక్షిత పునరవాస కేంద్రాలకు తరలి వెళ్లాని కలెక్టరు సూచించారు. పశువులను సురక్షిత ప్రదేవాలకు తరలించి పశుసంపదను కాపాడుకోవాలన్నారు. తుపాన్ వర్షము సంబందిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్‌ని కంట్రోల్ రూమ్ నెంబరు 081429303 పోన్ చేయాలని కలెక్టరు సూచించారు. అలాగే తుపాన్ కారణంగా ఎన్టిఅర్ భరోసా సదరన్ అప్పీల్ పున: పరిశీలను క్యాంపులు వాయిదా వేశామని చెప్పారు.

# జిల్లాలో.. మొంథా.. తుఫాన్ ప్రభావం..!

- సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షం
- తుఫాను దిశ మార్చుకుంటే జిల్లాకు.. భారీ వర్షాలే..
- అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్
- కోసిగిలో.. పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- నంద్యాల జిల్లాలో పాఠశాలకు సెలవులు
- కర్నూలు జిల్లాలో సెలవులు ఇవ్వాలని.. కోరుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు



**మొంథా తుఫాన్ దెబ్బకు.. రాష్ట్రం మొత్తం అప్రమత్తమైంది. భారీ వర్షాలు కురుస్తున్నాయి. అదే క్రమంలో కర్నూలు జిల్లాలోనూ తుఫాను ప్రభావం కనిపిస్తోంది. సోమవారం రాత్రి నుంచి జడివాన కురుస్తుంది. దీంతో కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొలాల్లో నీరు నిలిచిపోతుంది. వర్షం కారణంగా రాకపోకలు తగ్గిపోయాయి. జనం ఇళ్లలో నుంచి బయటికి రావడం లేదు. తుఫాను ప్రభావం జిల్లాలో స్పష్టంగా కనిపిస్తోంది.**







**కర్నూలు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రస్తుతం తీవ్రమైన వాయుగుండంగా మారి కోస్తా వైపు దూసుకుపోతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుఫాన్ ప్రస్తుతం చెన్నైకి 640 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 740 కిలోమీటర్లు, కాకినాడకు 70 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, రేపు రాత్రికి కాకినాడ సమీపంలో మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళ, బుధవారాల్లో గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించింది.

కర్నూలు జిల్లాలో అప్రమత్తం..మొంథా తుఫాన్ ప్రభావంతో కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యుత్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, డీఎంహెచ్‌ఓ శాఖల అధికారులను ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


• వివరాలు 2లో


## రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి

**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, అక్టోబరు 28, ప్రభాతవార్తః**

అధికవర్షాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, అలాగే దొర్నిపాడు మండ లంలో ఉద్యోగాల పేరిట డబ్బులు కట్టి మోస పోయిన ప్రజలకు న్యాయంచేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తీసుకెళ్లారు ఈసందర్బంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ముఖ్యమంత్రికి వివరిస్తు మొక్కజొన్న పంటకోసి అరబెట్టిన ధాన్యం ఎడతెరిపి లేని వర్షం ప్రభావం వల్ల సుమారు 1,35,000 క్వింటాళ్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తుఫాన్ తగ్గిన వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తామని హామి ఇచ్చారు. అలాగే కోత దశలో ఉన్న పంట కూడ సుమారు 88 వేల క్వింటాలు పంట నష్టం వాటిల్లిందని వారిని కూడ ఆదుకోవాలని తెలిపారు. నష్టపోయిన ప్రతిరైతుకు న్యాయంచేస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారు. అలాగే దొర్నిపాడు మండలం లో హెల్త్ అండ్ వెల్త్ ద్వారా ప్రజల నుండి డబ్బులు కట్టించుకోని ప్రజలకు మోసం చేశారని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలకు అదేశించాలని కోరారు. స్పందించిన ముఖ్య మంత్రి డిజిపికి అదేశాలు జారీచేసి మోసపో యిన ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని హామి ఇచ్చినట్లు ఆమె తెలిపారు.





## శ్రీశైలదేవస్థానంలో.. అంతర్గత బదీలీలు.. కొందరికేనా..?

**: సీటు మార్పు లేకుండా చక్రం తిప్పుతున్న.. ఉద్యోగులు ఎవరు?**

**క్షేత్రపాలన సౌలభ్యం,అక్రమాలకు తావులేకుండా, ఉద్యోగులం దరికి పాలనలో ఒకే ఉత్తర్వులను అమలు పరిచే విధంగా దేవదాయశాఖ ఉన్నతాధికారులు ప్రతి మూడు,లేక ఆరు నెలలకు ఒకసారి అంతర్గత బదీలీలు నిర్వహించాలని ఉత్తర్వులను జారి చేసిన సంగతి ఉద్యోగులందరికి తెలిసిన సంగతే.ఈ ఉత్తర్వులను ఆధారంగా చేసుకొని క్షేత్రపాలనాధి కారి ఉద్యోగులందరికి అంతర్గత బదీలీలు నిర్వహించాల్సి ఉంది. బదీలీలు చేసే క్రమంలో క్షేత్రపాలనాధికారి ఎందుకో మరి కొందరికే అంతర్గత బదీలీలు చేస్తున్నారన్నా విమర్శలు ఉద్యోగుల నుండి వెల్లువేత్తుతున్నాయి.ఉన్నతాదికారులు జారి చేసిన ఉత్తర్వుల అమలుకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నాడన్న సందేహాలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.క్షేత్రపాలనాధికారికి పాలనపై పట్టుతప్పిందా..? రాజాకీయ పార్టిల ఓత్తిళ్లు ఏమైన ఉన్నాయా..?సీట్లు మార్పులేకుండా ఉద్యోగులు ఏమైన పలుకుబడి ఉపయేగిస్తున్నారా..?ఎది లేకపోతే అంతర్గత బదీలీలు అనేవి అందరి ఉద్యోగులకు ఎందుకు వర్తింపు చేయలేకున్నారు...?ఈ ప్రశ్నలకన్నింటికి అంతర్లీనం వెలుగు చూడాల్సిఉంది.**

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు28,ప్రభాతవార్త**

2019-2021 నడుమ అప్పట్లో క్షే త్రపాలనాధికారిగా పనిచేసిన అధికారి ఉద్యోగుల అక్రమాల డొంక కదలించిన సంగతి కూడా ఉంది.కొందరు ఉద్యోగులు తమ సీట్లు మార్పులేకుండా చక్రం తిప్పుతూ అంతర్గత బదీలీలు అనే మాటకు తావులేకుండా తమ స్వలాభ పనులు చాకచక్యంగా జరుపుకుంటున్నారనే గుసగుసలు ఉద్యోగుల నుండి జరుగుతున్నాయి.సీట్లలో ఫెవికల్ వీరులుగా పాతుకుపోయిన ఉద్యోగులు ఏ లాబాపేక్ష లేకుండా ఉన్నరా...?అంటే అ మాటకు అర్థమే ఉండదంటారు కొందరు ఉద్యోగులు.క్షేత్రంలోని కొన్ని విబాగాల్లో పైపై ఆదాయాలు చేకూరే చోట ఇప్పటికే కొందరు ఉద్యోగులు పాతుకుపోయి సంవత్సరంకు పైగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్నారని క్షేత్ర ఉద్యోగుల్లో చర్చాగా మారింది.ఈ పాతుకుపోయిన ఉద్యోగులు ఎవరన్నది క్షేత్రపాలనాదికారికి తెలియదా...?తెలిసి కూడా మౌనం ఎందుకు ప్రదర్శిస్తున్నట్లు...?పాలన పారధర్శకతను ఎందుకు పాటించడం లేదు...?అన్న ప్రశ్నలకు వెచి చూడాల్సి ఉంది.క్షేత్రంలోని కొందరి ఉద్యోగులపై ఆడిట ్ విభాగం అభ్యంతరాలను తెలపుతూ క్షేత్రపాలనాధికారికి లేఖను పంపినట్లు కూడా చర్చ జరుగుతుంది.ఏది ఏమైనప్పటికి అంతర్గత బదీలీలు ఏమైన జరిపితేఅందరికి వర్తించే విధంగా పాతుకు పోయిన ఉద్యోగులు ఎవరన్నది క్షేత్రపాలనాధికారి గుర్తించి మార్పులు చేయగలిగితే బాగుటుందని ఉద్యోగులు కోరుతున్నారు.

**ఈఓ వివరణ:** అంతర్గత బదీలీల్లో ఉద్యోగుల మార్పులపై ఈఓ శ్రీనివాసరావును వివరణ కొరేందుకు ప్రభాతవార్త చరవాణి ద్వారా ప్రయత్నించగా వారు స్పదించలేదు.

## ప్రతి పంటను తప్పనిసరిగా.. ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి

**- గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్**

**- మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్**




**తుగ్గలి, అక్టోబరు 28,ప్రభాతవార్త:**

ప్రతి పంటను తప్పని సరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో రైతులు ఉల్లి గ్రేడింగ్ చేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రతి రైతు తమ పంట వివరాలను తప్పని సరిగా ఈ-క్రాప్ యాప్ ద్వారా నమోదు చేయించుకో వాలని తద్వారా పంట భీమా, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడుతు పంటల వ్యయాలు మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపంట సాగె ఎకరాకు సుమారు రూ.75 వేల నుండి రూ.లక్ష వరకు ఖర్చు అవుతుందని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించగా వాటిని పరిష్కారించేందుకు సంభంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. మండల పరిధిలో మొత్తం 21 వవేల మంది రైతులు 25 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారని అందులో ప్రధానంగా కందులు,సజ్జ, పత్తి, టమోటా, ఉల్లి పంటలు ఉన్నాయని, అలాగే ఉల్లి పంట విషయంలో 941 మంది రైతులు 2051 ఎకరాల్లోఉల్లి పంట సాగు చేస్తున్నారని మండల వ్యవసాయశాఖ అధికారి సురేష్‌బాబు కలెక్టర్‌కు తెలిపారు. పంటల సాగులో రైతుల శ్రద్ద కష్టపడి పనిచేసే తీరును కలెక్టర్ రైతులను ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతు పంటల సాగును వంద శాతం ఈ-క్రాప్‌లో నమోదు అయ్యేలా రైతులకు అవగాహాన కల్పించి, సకాలంలో ఈ క్రాప్ నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అదేశించారు. అనంతరం రాతన లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. మొంథు తుఫాన్ దృష్ట్యా తరగతి గదులను పరివీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణికి పలు సూచనలు సలహాలను ఇచ్చారు. అలాగే వంటశాలను, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంటలను రుచి చూసారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మెను ప్రకారం అంధించాలని హెచ్‌ఎం కు సూచించారు. అలాగే కలెక్టర్ విద్యార్థులతో



నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్తాయికి ఎదగాలని తెలిపారు. టిడిపి కార్య నిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు మనోహార్‌చౌదరి కలెక్టర్‌ను మర్యాద పూర్వకగా కలిసి తుఫాన్ వల్ల పష్టపోతున్న ఉల్లి రైతుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, మండల తహాసిల్దార్ రవి, ఏవో సురేష్‌బాబు, ఎంపిడివో విశ్వమోహాన్, ఇన్‌చార్జ్ ఎపిడివో శ్రీహారి, ఆర్.ఐ. వెంకట్రాముడు ,విఆర్వ్ నాగేంద్ర, పంచాయితీ కార్యదర్శి శివ, ఎంఈఓలు మాలతి,రమా వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇసు(కా)సుల.. వేట..!



- మాఫీయాకు కలిసొచ్చిన వెసులుబాట్లు
- నదీగర్భాలను కుళ్లబొడుస్తూ తవ్వకాలు
- ట్రాక్టర్లతో రహస్య ప్రదేశాల్లో నిల్వలు
- అక్కడి నుంచి లారీలు, టిప్పర్లతో అమ్మకాలు
- పొరుగు మండలాలకు యథేచ్ఛగా రవాణా

**ఉచిత ఇసుక విధానం అక్రమార్కులకు బంగారు బాతులా మారింది. కాసుల వర్షం కురిపిస్తోంది. నదులు, గెడ్డలు, వాగుల నుంచి ట్రాక్టర్లతో దర్జాగా తరలిస్తూ రహస్య ప్రదేశాల్లో గుట్టలు గుట్టలుగా నిల్వచేసి ఆపై టిప్పర్లు, లారీలతో విక్రయాలకు దిగుతున్నారు. పట్టించు కోవాల్సిన యంత్రాంగం ప్రలోభాలకు లోనై చేష్టలుడిగి చూస్తోంది. ఇసుకాసురులు పట్టపగలే ప్రకృతి వనరులను దోచేస్తోంటే కనీసం స్పందించడం లేదు.**



**కర్నూలు అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :**

తుంగభద్ర నది, ఎమ్మిగనూరు మండల పరిధిలోని వాగులు, వంకలు నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఇతర మండలాలకు తరలిపోతోంది. వైసీపీ ఏలుబడిలో ఇసుక ఎండమావిగా మారడంతో భవన నిర్మాణ రంగం పడకేసింది. ఆ రంగంపై ఆధారపడిన లక్షలాది మంది కూలీలు, వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. ఆ దుష్ప్రభావం రాష్ట్ర ఆర్థికాన్ని సైతం కకావికలం చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రారంభంలో ఎదురైన బాలారిష్టాలను అధిగమించి పకడ్బందీగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఫలితంగా భవన నిర్మాణా రంగం ఇప్పుడిప్పుడే పరుగులు తీస్తూ కూలీలు, వ్యాపారుల్లో మును పటి ఉత్సాహం కనిపిస్తోంది, అయితే ఇప్పటికీ అక్కడక్కడ నెలకొన్న ఇసుక కొరతను అదనుగా చేసుకొని అక్రమార్కులు పుట్టుకొస్తున్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం కల్పించిన వెసలుబాట్లును ఆసరాగా చేసుకొని మాఫీయాను మించిన ఎత్తులతో ఇసుకను జిల్లా సరిహద్దులే దాటించేస్తున్నారు. ఇందులో భాగంగా సమీప నదులు, వాగుల్లోని ఇసుకను సొంత అవసరాల ముసుగులో ట్రాక్టర్లతో రహస్య ప్రాంతానికి తరలిస్తూ అక్కడ పెద్ద ఎత్తున నిల్వచేస్తూ డిమాండ్ ను బట్టి అవతలివారితో ముందే కుదుర్చుకున్న రేటుకు అమ్మకాలు సాగిస్తూ రెండు చేతులా కాసులు పోగేసుకుంటున్నారు. ఇందులో మరో కోణం కూడా ఉంది. అక్రమార్జనకు అదీ ఇదీ, అక్కడా ఇక్కడా తేడా లేకుండా ఎక్కడ బడితే అక్కడ నదీగర్భాలను కుళ్లబొడుస్తున్నారు. తవ్వకాలు జరిగిన ప్రదేశాలు ఊబిలా మారి అమాయకుల ప్రాణాలు తోడేస్తున్నాయి. అలాగే మూగజీవాలు కూడా ఇసుకాసురుల కాసుల కక్కుర్తికి బలైపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అధికారుల్లో కొందరు ఏమీ పట్టనట్టు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇసుక అక్రమ రవాణా బాగోతం ఎక్కువగా చీకట్లోనే నడుస్తోంది. ఇతర జిల్లాలకు ఇసుక రవాణా చేయాల్సిన లారీలు, ట్రాక్టర్లు ఇసుక నిల్వలున్న రహస్య ప్రదేశానికి చేరుకున్నాక..


• వివరాలు 2లో


## ఆర్టీసీ బస్సు-లారీ ఢీ

**- మహిళ మృతి - పలువురికి తీవ్ర గాయాలు**

**అవుకు రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్తః**

నంద్యాల జిల్లా అవుకు రిజర్వాయర్ సమీపంలోని మలుపువద్ద వేగంగా ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు-లారీ ఢీకొన్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే బనగానపల్లె ఆర్టీసీ డిపోలో అద్దెకు చెందిన ఏపీ21టిఎక్స్7451 అనే నంబరు గల ప్రైవేట్ బనగానపల్లె నుండి తాడిపత్రికి వెళ్తుండగా ఏపీ39యుక్యూ1009 అనే నంబరు గల లారీ తాడిపత్రి నుండి బనగానపల్లెకు వస్తుండగా అవుకు రిజర్వాయర్ మలుపు సమీపంలోకి వచ్చేసరికి రెండు వేగంగా బలంగా ఎదురేదురుగా ఢీకొనడం జరిగింది. ప్రమాదంలో ముందు భాగం సీటులో కూరొ్చన్న అవుకు మండలం శివవరం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (55) తల భాగం నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది. మరో 16 మంది బస్సులో కుదుపులకు తీవ్రగాయాలు అయి సృహాతప్పి ప్రయాణికులు పడిపోవడం జరిగింది. బస్సులో మొత్తం 40 ప్రయాణికులు ఉన్నట్లు తెలుసో్తంది. ప్రమాదం జరిగిన ఘటన వద్ద బస్సు లారీ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో దాదాపు 2 గంటల సేపు ట్రాఫిక్ స్థంభించింది. ఘనట స్థలానికి చేరుకున్న అవుకు పోలీసులు జేసీబితో బస్సు, లారీని వేరుచేసి రాకపోకలకు అంతాయం లేకుండా చేశారు. మృతిచెందిన లక్ష్మీదేవిని పోస్టుమార్ట ం నిమిత్తం అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన క్షతగాత్రులను అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించగా వారిలో కొంతమందికి విషమంగా ఉండడంతో కర్నూలు, నంద్యాల ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# ఆత్మకూరు వ్యవసాయశాఖ పంటలపై అధిక వర్షాల ప్రభావం

**: పంటపొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం : ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్‌లో పంటల పరిశీల: వరి, మొక్కజొన్న, మినుము, పత్తి పంటలను పరిశోదన చేసిన ఆర్ఏఆర్ఎస్ నంద్యాల శాస్త్రవేత్తలు : ఆత్మకూరు వ్యవసాయశాఖ ఇంచార్జీ సహాయ సంచాలకులు హేమలత**





**ఆత్మకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఎడతెరపి లేని భారీ వర్షాలతో నష్టపోతున్న రైతన్నల కష్టసుఖలను తెలుసుకునేందుకు భారీ వర్షాలను లెక్కచేయకుండా తుపాన్‌లోనే రైతుల పండించిన పంటలను పర్యవేక్షణ చేసేందుకు మంగళవారం ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, వడ్లరామాపురం, నల్లకాల్వ, కురుకుంద గ్రామాలలో అధిక వర్షాలతో నీట మునిగిన వరి, మొక్కజోన్న, మినుము, పత్తి పొలాలను నంద్యాల ఆర్ఏఆర్ఎస్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన శాస్త్రవేత్తల బృందం పంటలను పరిశీలన చేశారు. వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జీ సహాయ సంచాలకులు ఏఓ హేమలత ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కే.వెంకటరమణమ్మ, డాక్టర్.ఏ.మల్లీశ్వర్‌రెడ్డి, డాక్టర్ బాలాజినాయక్‌లు మొక్కజొన్న పంట నేలకు వాలిపోయిన కారణంగా కంకిలో గింజలు నల్లరంగు మారడం కంకిలోనే మొలకలు రావడం శీలింద్రాలు గమనించారు. వరి పంట నేలకు వాలిపోవడం వలన గింజలు నల్లగా మారీ మా తెగులు, ఆకు ఎండు తెగులు అకడక్కడ గమనించిట్లు శాస్త్రవేత్తల బృందం తెలిపారు. పత్తిలో కాయ కుల్లు తెగులు, సూక్ష్మ దాతు లోపాలు రసం పీల్చే పరుగులు ఉదృత్తిని ఎక్కువ గమనించిన్నట్లు శాస్త్రవేత్తల బృందం తెలిపారు. మినుము సాగు చేస్తున్న రైతులు తగిన మోతాదులో అధికారుల సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. ఈ సందర్బంగా శాస్త్రవేత్తల బృందం మాట్లాడుతూ వరి పొలాలలో రైతన్నలు సాగు చేసే సమయంలో అధికంగా ఉన్న నీటిని అంతర్గత కాల్వల ద్వార బయటికి పంపే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత గింజరంగు మారకుండా నివారించడానికి ప్రోపిజోనల్ 200 మీ.లీ ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. పత్తి సాగు రైతులు పత్తికాయలో తెగులు నివారణకు కాపర్ యాక్సి క్లోరైడ్ 3గ్రాములు, ప్లాంటో మైసిన్ 0.2మీ.గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కజోన్న కంకుల మీద మొలకలు రాకుండా 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని శాస్త్రవేత్తల బృందం రైతులకు సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. వీరి వెంటా గ్రామీణ ప్రాంత రైతులు, ఎంపిఈఓ, వివిఏలు తదితరులు పాల్గోన్నారు.

## సాగుకు రాని భూమిని పరిశీలించండి -జేసి

**ఆలూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మనేకుర్తి గ్రామంలో పవర్‌గ్రిడ్ కోసం సాగు భూములు కాకుండ రైతులు తెలుపుతున్న ప్రత్యామ్నాయంగా సాగుకు పనికిరాని భూములను చూడాలని పవర్ గ్రిడ్ అధికారులకు, తహసిల్దార్‌ను



జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్‌ఖ్వామర్ సూచించారు. మనేకుర్తి గ్రామంలో పవర్ గ్రిడ్ కొరకు రెండు పంటలు పండించే సాగుభూములను ఇవ్వలేమని సాగుకుపనికిరాని చౌడు భూములను తీసుకోవాలని రైతులు రెవెన్యూ అధికారులకు, ఆర్డీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం జేసి భూములను పరిశీలించారు. స్తానిక రైతులు, రైతు సంఘం జిల్లా నాయకులు హానుమంతు, మండల నాయకులు ఈరన్న, కేపి నారాయణస్వామి జేసిని కలిసి గ్రామంలో చిన్నసన్నకారు రైతులు పంట భూములలో సాగుకు పనికి వచ్చే భూములు పోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతారని కావున కావున పవర్ గ్రిడ్‌ను మరో ప్రాంతానికి మార్చాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పంధించిన జేసి రైతులకు మేలు జరిగేలా చూస్తామనిచౌడు భూములను చూడాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. తహసిల్దార్ శోభ సువర్ణ, మండల సర్వేయర్ అరుణజ్యోతి, విఆర్వో ఆనంద్, సచివాలలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ తప్పనిసరి. ఏపీవో మాధవ శంకర్

**ఆదోని రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సభ్యుడు ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీఓ మాధవ శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో గ్రామ ప్రజలకు ఈ కేవైసీ పై అవగాహన సదస్సు కల్పించారు. అనంతరం ఆయన గడపగడప తిరుగుతూ జాబ్ కార్డ్ కలిగిన సభ్యులకు ఈ కేవైసీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన జాబ్ కార్డుదారులు ఉపాధి పనికి రావాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా ఈకేవైసీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకొని ఎడల ఉపాధి హామీ జాబ్ కార్డు ఇన్ యాక్టివ్ లోకి వెళ్తుందని కొన్ని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాల కూడా రావని తెలియజేశారు. టెక్నికల్ అసిస్టెంట్ మల్లీ. ఫిల్ అసిస్టెంట్ చిన్న మల్లేష్ మెట్లు బీమా మాదేవ్ పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంత్రాలయం, అక్టోబరు28, ప్రభాతవార్త;**

మొంథా తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివాంజల్ ప్రజలకు సూచించారు. మంగళవారం ఆయన ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. ఈదురుగాలులు వల్ల రేకుల షెడ్లు గాలికి ఎగరకుండా చూసుకోవాలన్నారు. వర్షాల వల్ల పాత మట్టి మిద్దెలు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకుని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. వాగులు ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం చేయరాదన్నారు. నదీ తీరంలో ఉన్న వారు రాత్రిపూట నదిలోకి వెళ్లే ప్రయత్నం చేయరాదన్నారు.

## సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**- వార్తకు స్పందన**



**పత్తికొండ, అక్టోబరు 28, ప్రభాతవార్త :** స్తానిక ట్రెజరీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వార్త తెలుగు జాతీయ తెలుగు దిన పత్రికలో వచ్చిన కథనాలకు స్పంధించిన జిల్లా అధికారి సుబ్బారాయుడు బృందం తనిఖీలు చేపట్టారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు రికార్డులను దాదాపు నాలుగు గంటల పాటు తనిఖీ చేశారు. అక్రమాలపై మాదృష్టికి తెస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## మొంథా తుఫాన్ దృశ్యా ఉద్యానపంటల సాగు రైతులు జాగ్రత్తలు పాటించాలి



**ఆళ్లగడ్డ, అక్టోబరు 28, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలో 6900 ఎకరాల్లో పండ్లు, కూరగాయలు, పూల సాగుచేస్తున్న రైతులు మొంథా తుఫాన్ దృశ్యా తగు జాగ్రత్తలు పాటించి తమ ఉధ్యాన పంటలను కాపాడుకోవాలని ఆళ్లగడ్డ ఉద్యానశాఖ అధికారి దస్తగిరి తెలిపారు. ఉల్లిసాగుచేసే రైతులు కోతకు సిద్దంగా వుంటే కోతకు ఆలస్యం చేయాలని వీలైనంత త్వరగా చేలల్లో ఉన్న అధికనీటిని తీసివేసి పంట ఎదుగుదలకు తోడ ్పడే బూస్టర్ డోస్ ఎరువులను వేసుకోవాలన్నారు. బొప్పాయికి మొదలు దగ్గర ఉన్న నీళ్ల తీసివేయాలని మొదలు కుళ్లరాకుండా రెడోమిల్ గోల్డ్ 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొదలు వద్ద వర్షం అగిన వెంటనే పోయాలని, సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలన్నారు. నిమ్మ, మామిడి లో పడిపోయిన చెట్లను తిరిగిలేపి మట్టిని ఎగదోయాలన్నారు. విరిగిన కొమ్మలను తీసివేసి బోర్డుపేస్టు పూసి మధ్యలో దున్నుకోవాలన్నారు. చెట్లు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటికి సూక్ష్మపోషకాలతో పాటు పిచికారి చేసుకోవాలన్నారు. మిరప, ఇతర కూరగాయాల పంటల చేలల్లో ఉన్న అధిక నీటిని తీసివేసి వర్షం అగిన వెంటనే 19-19-19 లేదా, 13ః0ః45 స్ప్రే చేసుకోవాలన్నారు. పసుపులో దంపకుళ్ల నివారణకు వర్షం అగిన వెంటనే ట్రైకోడెర్మా, సుడోమనాస్ డ్రిప్ ద్వారా లేదా పైపాటుగా ఎకరాకు రెండు కేజీలు వేసుకోవాలన్నారు. అరటిలో మురుగునీటిని వెంటనే తీసివేసి నీరు నిల్వ ఉండకుండా చూసుకోని నేల అరినతరువాత అంతరసేద్యం చేసుకొని 5-6 నెలల వయసు ఉన్న మొక్క ఒక్కొంటికి 100 గ్రాముల యూరియా, 80 గ్రాముల మూరేట్ అఫ్ ఫోటాష్ 25 రోజుల వ్యవధిలో రెండుసార్లు వేయాలన్నారు. మందులలో ఏదైనా ఒక మందును లీటర్ నీటికి 0.50 మీ.లి.జిగురును కలుపుకొని 15 రోజులకు ఒకసారి మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు. అధికవర్షాలతో రైతులు పంటలు నష్టపోయినట్లయితే తమ దగ్గరలోని రైతుసేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలన్నారు.

## తుఫాన్ ప్రభావం తగ్గేవరకు పంటకోతలు కోయవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి**

**రుద్రవరం, అక్టోబరు 28, ప్రభాతవార్త :**



ప్రస్తుతం మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షం తగ్గేవరకు పంట కోతలు కోయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయశేఖర్ రైతులకు సూచించారు. మంగళవారం మొంథా తుఫాన్ వల్ల రైతులకు పంటల్లో కలుగు నష్టాలపై అవగాహన కల్పించుటకు మండల పరిధిలోని నర్సాపురం, ఆలమూరు గ్రామాల్లోని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పొలంలో ఉన్న మొక్కజొన్న పంటను వర్షం తగ్గేవరుకు కోయవద్దని పంట కోత కోసిన మొక్కజొన్న ధాన్యం మొలకరాకుండా ఉండడానికి 5శాతం ఉప్పుద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. వరిలో అధికవర్షాల వల్ల పాముపొడ తెగులు ఎక్కువగా అశిస్తుందని దాని నివారణకు వర్షం తగ్గిన తరువాత మడిలోని నీరును కాల్వల ద్వారా తీసివేసి క్రొపికోనోజోల్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తే రైతులకు లబ్దిచేకూరుతుందన్నారు. ప్రభుత్వం సబ్సీడి ద్వారా రైతులకు టార్పలిన్ పట్టలను ఇవ్వాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామన్నారు. మొక్కజొన్న కొనుగోలుపై మార్క్‌ఫెడ్ కొనుగోలుచేస్తే మొలక వచ్చిన మొక్కజొన్నధాన్యాం గురించి ప్రభుత్వ అనుమతి కోరుతామన్నారు. వర్షప్రభావంతో పంట నష్టం జరిగితే రైతే సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా నష్టాలను అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.మండల వ్యవసాయ అధికారి జి.సుమతి,రైతుసేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యం

**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు 28, ప్రభాతవార్త;** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని ఎస్ఎంకేవీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యానగర్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి డివిజనల్ స్థాయి సెలెక్షన్‌లను ఘనంగా ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో స్నేహపూర్వకంగా మేమకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, జట్టుగా పనిచేసే గుణం అలవరుస్తాయన్నారు. హెచ్ఎం రామాంజనేయులు, ఎంఈఓలు మెయినుద్దీన్, బాలయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్, డివిజన్ ఇన్‌చార్జి కవిరాజు, పీడీలు ఖలీల్, రామన్న, నరసింహరాజు, నరసింహులు, హనీఫ్, శ్రీనివాసులు, సూరజ్, శ్రీరాములు, చెన్నబసవ, శేషు, గంగాధర్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసులలో ముద్దాయిలైన నా భర్త సైపుద్దిన్ వారి అన్నను సస్పెండ్ చేయాలి



**ఆళ్లగడ్డ, అక్టోబరు 2, ప్రభాతవార్తః** నన్ను నమి ్మంచి మోసం చేయడమే కాకుండా నాపై దాడిచేసి రెండు ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న నా భర్త సైపుద్దిన్, అలాగే బావ అబ్దుల్ సుబాన్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని సైపుద్దిన్ భార్య చిటికెల అరుణ కుమారి డిమాండ్ చేశారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహాంకు ఆమె మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం నాయకులు, మహిళా నాయకురాలుతో కలిసి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించి ఆమె పెళ్లి ఫోటోలతో నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హిందూ ముస్లీం బాయి బాయి నినాదం మత సామరస్యం భారతీయ సమాజంలో ఐక్యతకు ప్రతీక అన్నారు. పవిత్రమైన ముస్లీం మతంలో పుట్టి దళిత మహిళ అయిన నన్ను ప్రేమ పేరుతో నన్న నమ్మించి పెళ్లి చేసుకొని సైపుద్దిన్ నన్నుమోసం చేశారన్నారు. నాజీవితం నాశనం చేయడమే కాక మరో ముస్లీం అమ్మాయిని రెండో వివాహం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. నాభర్త సైపుద్దిన్‌ను వారి కుటుంబ సభ్యులను ఐదుపూటల నమాజ్‌చేసే పవిత్రమైన మత పెద్దలు దీనిని గమనించి వీరిని పవిత్రమైన ఖురాన్‌కు, ముస్లీంలకు మచ్చతెస్తున్న వీరిని ముస్లీం మతపెద్దలు వెలివేయాలని చీరచాచి వేడుకుంటానని కోరారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నాకు మోసం చేసిన సైపుద్దిన్ వారి అన్న అబ్దుల్ సుబాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధాకర్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రాయలసీమ మిల్లు కార్మికుల బకాయిలను తక్షణమే చెల్లించాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప**



**ఆదోనిలీగల్, అక్టోబరు 28, ప్రభాతవార్త;** రాయలసీమ మిల్లు కార్మికుల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూః ఆదోని పట్టణంలో వేలాది కార్మికులకు జీవనాధారణమైన మూడు స్పిన్నింగ్ మిల్లులు మూతబడ్డాయన్నారు. దీని ఫలితంగా వీటిపై ఆధారపడిన వేలాది మంది కార్మికులు వీధిన పడ్డారన్నారు. కానీ చట్టబద్ధంగా కార్మికులకు రావాల్సిన గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ చెల్లించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాయలసీమ మిల్లు గోడౌన్స్‌ను నెలకు 5 నుంచి 6 లక్షలకు బాడుగకు ఇస్తున్నా కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు మాత్రం ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే 150 నుంచి 200 మంది కార్మికులకు పీఎఫ్, పెన్షన్ నేటికీ ఇవ్వలేదన్నారు. ఈ దీక్షకు మద్దతుగా వచ్చిన పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ మాట్లాడుతూ మిల్లు మూతబడి 25 సంవత్స రాలు అయినా కార్మికులు అనారోగ్యం, వృద్ధాప్యంతో చనిపోయారన్నారు. యాజమాన్యం పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, పెన్షన్ అందించా లన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఐఎఫ్‌టీయూ మండల నాయకులు సౌరప్ప, కుమార్, నారాయణ, మల్లి, ఖాదర్, ఇస్వీ మల్లికార్జున, లింగన్న, కార్మికులు పాల్గొన్నారు.

## స్వర్గానికి చక్కగా దారి.. శ్మశానానికి నరకంగా ఆ రహదారి..



**మద్దికెర, అక్టోబరు 28, ప్రభాతవార్త ;** మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో మరణించిన వారిని శ్మశానికి తీసుకెళ్లాలి అంటే అష్టకష్టాలు పడుతూ పడిలేస్తూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో మరణించిన వారికి అంత్యక్రియలకై తీసుకెళ్లేందుకు రహదారి అధ్వానంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో మరణించిన వారికి స్వర్గానికి చక్కగా దారి ఉన్నా... శ్మశానానికి వెళ్లడానికి మాత్రం రహదారి నరకంగా మారిందని, శ్మశానానికి వచ్చిన పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యాసాయి పాఠశాల విద్యార్థులు



**మద్దికెర, అక్టోబరు 28, ప్రభాతవార్త;** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పత్తికొండ తాలూకాలో జరిగిన పోటీల్లో జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు శ్రీ విద్యాసాయి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నుంచి అండర్-14 ఖోఖోలో శ్రుతి, అండర్-17లో సాయిలక్ష్మీశ్రీ, అండర్-17 కబడ్డీలో అరవింద్, అండర్-14 కబడ్డీలో అమృత సహస్రలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సునీత, కరస్పాండెంట్ వెంకటమాధవ్, పీఈటీ ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.

## పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకుంటే చర్యలు

**- ఎస్ఐ మారుతి**



**హాలహర్వి, అక్టోబరు 28, ప్రభాతవార్త;** ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్ల (ప్రయాణికులు)ను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని హాలహర్వి ఎస్ఐ మారుతి హెచ్చరించారు. మంగళవారం హాలహర్విలో వాహనాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్యాసింజర్లను కానీ, వ్యవసాయ కూలీలను గానీ పరిమితికి మించి ఎక్కించుకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ద్వితీయ చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఉచిత ఇసు(కా)సుల.. వేట..!

(మొదటి పేజీ తరువాయి ) : వాటితో వచ్చే క్రేన్ లతో లోడింగు పూర్తిచేస్తారు. మెరుపు వేగంతో అవి అక్కడ్నుంచి మాయమైపోతుంటాయి. మార్గమధ్యలో పట్టుబడితే అమ్మకం, కొనుగోలుదారులకు మధ్య ముందుగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరువర్గాలు నడుచుకుంటాయి. ఏం చేసైనా సరే కేసులు లేకుండా బయటపడడమే ఒప్పందం సారాంశం. ఇసుక బాగోతం ఇంత యథేచ్ఛగా జరుగుతున్నా కనీస చర్యలు కనిపించకపోవడంతో పాతవారికి తోడుగా కొత్త అక్రమార్కులు సైతం పుట్టుకొచ్చి వాగులు, నదుల గర్భాలను తవ్వుకుపోతున్నారు. స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని, మండల సరిహద్దులు దాటకుండా చూడాలని జిల్లా అధికారులు నిర్దేశించారు. నిబంధనల ఉల్లంఘనులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వీటిని ఇసుకాసురులు పట్టించుకోవడం లేదు. అధికారులూ నిఘా పెట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి అక్రమంగా ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో.. మొంథా.. తుఫాన్ ప్రభావం..!

(మొదటి పేజీ తరువాయి ) : వరద ప్రభావిత ప్రాంతాలకు అవసరమైన మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీ అధికారులు, వైద్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆయా ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలలో వర్షం నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకున్నారు. అదే క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. విద్యుత్ ఉద్యోగుల సైతం అప్రమత్తంగా ఉన్నారు. ఇక పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎక్కడికి ఎక్కడ అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

**పాఠశాలకు సెలవులు:** మొంథా తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లాలో అక్టోబర్ 28న పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, కర్నూలు జిల్లాలో మాత్రం ప్రస్తుతానికి సెలవులు ప్రకటించలేదు. అయితే వర్షం కారణంగా కర్నూలు జిల్లాలో పాఠశాలలో వర్షం నీరు చేరింది అంతేగాక వర్షానికి విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడ్డారు. దీంతో కర్నూలు జిల్లాలో కూడా పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులు కోరుతున్నారు కానీ ఇంతవరకు విద్యాశాఖ ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు

**సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు:** తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ కదలికలపై ఎస్ఎంఎస్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్, వాట్సాప్ ద్వారా ప్రజలకు సమయానుకూల సమాచారం అందించాలని సూచించారు. 27 వేల మొబైల్ టవర్ల వద్ద డీజిల్ జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా తీరప్రాంత మత్స్యకారులను సురక్షితమైన షెల్టర్లకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. అవసరమైతే సహాయక చర్యల్లో డ్రోన్ల సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## కోటకందుకూరులో 120 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు



**ఆళ్లగడ్డ, అక్టోబరు 28, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని కోటకందుకూరు గ్రామాన్ని మంగళవారం మండల స్పెషల్ అధికారి హరిగోపాల్, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడిఓ నూర్జహాన్‌లు తమ సిబ ్బందితో సందరి ్శంచి మొంథా తుఫాన్ తీవ్రతను పరిశీలించారు. అనంతరం పురాతన ఇళ్ళల్లో మట్టిమిద్దెల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేసి కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 120 కుటుంబాల వారిని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. ఎస్ లింగదిన్నె గ్రామాన్ని సందర్శించి తుఫాన్ ప్రభావంపై ప్రజలకు తగు జాగ్రత్తలు తెలిపారు.

## మట్టిమిద్దెల్లో నివసించేవారిని గుర్తించాలి

**- తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్**



**రుద్రవరం, అకో ్టబరు 28, ప్రభాతవార్తః** మండల పరిధిలోని అయాగ్రామాల్లో మట్టిమిద్దెల్లో నివసించేవారిని గుర్తించి వారిని ఖాళీ చేయించాలని తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ విఆర్వోలకు అదేశించారు. మంగళవారం తహశీల్దార్ మాట్లాడుతూ విఆర్వోలందరు వారి వారి గ్రామాల్లోని ప్రమాదకరమైన మట్టిమిద్దెల్లో నివసించే వారికి మొంథా తుఫాన్ గురించి తెలియజేసి వెంటనే ఇళ్ళను ఖాళీ చేయాల్సిందిగా నోటీసులు ఇచ్చి వారిని సురక్షితమైన గ్రామంలో పాఠశాలలో, లేదా అప్పర్‌ప్రైమరీ పాఠశాలల్లో నివసింపచేయాల్సిందిగా ఆయన సూచించారు. ఇందుకు గ్రామపెద్దల సహాయ సహకారాలు తీసుకోవాలనా ్నరు. గ్రామాల్లో నీటిప్రవాహం ఎక్కువగా ఉన్నచోట మనుష్యులను, వాహనాలను వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావంతో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకల వద్ద ప్రమాదసూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఏవిధమైన సమస్యను గుర్తించినా, సంఘటన జరిగినా వెంటనే తమ కార్యాలయానికి తెలియజేయాలన్నారు.

## అధిక వర్షాలు ఉన్న నేపధ్యంలో.. రైతులు తమ పంటలను కాపాడుకోవాలి..!

**: మండల వ్యవసాయ అధికారి సుచరిత**



**పెద్దకడుబూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** 28,29, 30 తేదీల్లో అధిక వర్షాలు ఉన్న నేపధ్యంలో మండలంలోని వరి, పత్తి మరియు ఇతర పంటలు పండించే రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుచరిత అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో మురుగు కాలువలు ఏర్పాటు చేసి, నీటిని వేంటనే తీసివేయాలి. నీటిని తొలగించిన తర్వాత గింజ రంగు మారకుండా, పొడ తెగులు రాకుండా నివారించడానికి ఎకరానికి ప్రొఫికొనజోల్ 25 నిది200 లేదా వెంక్సాకొనజోల్ 5 (400) పిచికారీ చేసుకోవాలి పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి, అగిన నీటిని వేంటనే తీసివేయాలి. తుఫాను ఉన్న ఈ నాలుగు రోజులు పత్తి తీయడం చేయరాదు ఒకవేళ చేసిన తడి పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతనే మార్కెట్ కు తరలిస్తే మంచి గిట్టుబాటు ధర రైతుకు అందుతుందని పత్తి తీయడం కూడా ఉదయం 10 గంటల తర్వాత లేదా బాగా ఎండ కాసిన టైంలోనే తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆకుపచ్చ, కాయకుళ్ళు తెగులు నివారణకు మంంకోజెబ్ 3 గ్రా లేటరు నీటికి, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లేటరు నీటికి కలిపి మార్చి, మార్చి పిచికారి చేయాలి. ఆకు పచ్చ తెగులు మాత్రమే గమనిస్తే (ప్రాపికొనజోల్ 1 మి.లీ. లేటరు నీటికి కలిపి పిచికారి చేయాలి పంత, కాయలు రాలితే నాఫ్తలిన్ అసిటిక్ యుసిడ్ (ప్లానోఫిక్స్) 0.25. లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు రైతులు ఆయా గ్రామాల్లో ఆర్.బి.కే కేంద్రాల్లో వున్న వ్యవసాయ సిబ్బందిని సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు

## ఎన్‌సిసితో విద్యార్థులకు భవిష్యత్తు ఉంది




**కర్నూలు విద్య, అక్టోబరు 28, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో ఎన్‌సిసిలో ఉన్నవారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్, క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాలలో బాలుర విద్యార్థులకు 28 ఆంధ్రబెటాలియన్ లెఫ్టనెంట్ కల్నల్ (ఏవో) ఎం శశికుమార్ ఆధ్వర్యంలో క్యాడెట్‌ల ఎంపికలు నిర్వహించారు. ఈసందర్బంగా రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు పోలీస్‌శాఖ త్రివిధ దళాల్లో పనిచేసేందుకు తగిన ప్రాధాన్యత ఇస్తుండడం శుభపరిణామం అన్నారు. ఎన్‌సీసీ విద్యార్థుల శిక్షణలో తగిన తర్ఫీదు పొంది జనవరి 26న రిపబ్లిక్ పరెడ్‌లో పాల్గొనేవిధంగా మెలకువలు నేర్చుకోవాలన్నారు. సుబేదార్ జక్తర్ సింగ్ మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి కళాశాల ఎన్‌సిసి పూర్వ క్యాడెట్‌ల క్రమశిక్షణకు మారుపేరని జూనియర్ క్యాడెట్‌లు కూడ ఈసాంప్రదాయాన్ని కొనసాగించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడ ఎన్‌సిసి కోటా ఉండడం విద్యార్థులకు ఒకవరం అన్నారు. బెటాలియన్ అఫీసర్ డా.ఎం.బంగారు బాబు మాట్లాడుతూ 60 మందికి అవకాశం ఉంటే 75 మంది విద్యార్థులు పోటీ పడ్డారని తెలిపారు. ఎన్‌సీసీ అఫీసర్ జక్తర్ సింగ్, పి శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- ప్రోగ్రాం మేనేజర్ ఇంతియాజ్**


**దేవనకొండ, అక్టోబరు 28, ప్రభాతవార్త;**



పత్తి నాణ్యత ఉండేలా రైతులు చర్యలు తీసుకోవాలని భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఇంతియాజ్, అగ్రిటెక్నికల్ విస్తరణ అధికారి దివ్య పేర్కొన్నారు. మంగళవారం దేవనకొండ లోని రైతు భరోసా కేంద్రంలో మంగళ వారం పత్తి గింజల నాణ్యతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం భారత గ్రామ నవనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాబార్డు సహకారంతో రైతులకు పంట దిగుబడులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో కూడిన పత్తి మార్కెట్లకు తీసుకెళ్లినప్పుడే అధిక ధరలు వస్తాయన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాని పెంచాలన్నారు. సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులను పొందాలని సూచించారు. పత్తి తీత సమయంలో వాడాల్సిన పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. మారి సంస్థ లైవ్లీ కో ఆర్డినేటర్ లలిత, పి.కోటకొండ, కప్పట్రాళ్ల, కొత్తపేట, పొట్లపాడు, నేలతలమరి తదితర గ్రామాల రైతులు, ఫెసిలేటర్స్ పాల్గొన్నారు.

# తక్షణమే సిసిఐ కేంద్రాలు ప్రారంభించాలి..

**: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి**




**ఆదోని, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ప్రభుత్వం సీసీఐ కేంద్రాలను తక్షణమే పత్తి పంటకు స్వామినాథన్ కమిషన్ సూచన మేరకు క్వింటాలకు పదివేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందప్పకు జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా దిగుబడి 10 కింటాలు రావాల్సి ఉండగా కేవలం నాలుగైదు క్వింటాలు మాత్రమే పత్తి దిగుబడి వచ్చిందని ఈ కొద్దిపాటి పత్తిని మార్కెట్ కు తీసుకొని వస్తే క్వింటాలకు 4000 నుంచి ..7,000 లోపల ధర ఉండటం వల్ల రైతులు ప్రతి క్వింటాలకు 2000 నుంచి 4000 రూపాయల వరకు నష్టపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసం మందుల ద్వారా 8110 రూపాయలు ఎక్కడ అమలు కావటం లేదని. ఇదిగో అదిగో అని సిసై కొనుగోలు కేంద్రాలు నేటి వరకు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. దీనివల్ల వ్యాపారస్తులు ఆయన కాడికి కొనుగోలు చేసి విపరీతమైన లాభాలు పొందుతున్నారని రైతుల మాత్రం అప్పుల పాలై పోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పినప్పటికీ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పత్తి రైతుల కష్టాలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పైగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సందేశాల మేరకు పత్తి దిగుమతి సుంకం 11 పూర్తిగా రద్దు చేయడం వల్ల దేశంలోనే టెక్స్టైల్ మిల్లులో విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకోవడం జరుగుతుంది. అందువల్ల మన దేశంలోనే రైతులు వద్ద ఉన్న పత్తిని కొనుకొనే దిక్కు లేకపోయింది. నరేంద్ర మోడీ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దేశంలోని రైతులను సుంకాల నుండి రైతులను రక్షిస్తానని చెప్పారు ఆచరణలో అమెరికాకు లొంగిపోయారు ఇప్పటికైనా దిగుమతి సుంకం 11 రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రతి కేజీ పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తాడని చెప్పి రైతులు మోసం చేశారన్నారు. దేశంలో రూ 72 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన ఆంధ్ర రాష్ట్రం ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు. సూరి. మల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న తిక్కన్న, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, వెంకటేశులు, అయ్యప్ప, భాష ధనుంజయ, సిద్దయ్య, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30నుండి సిసిఐ పత్తి కొనుగోలు..



**కోసిగి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ఈ నెల 30 నుండి అనగా గురువారం నుండి కోసిగి మార్కెట్‌యార్డు పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని కోసిగి మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సా రెడ్డి తెలిపారు..మంగళవారం కోసిగి మార్కెట్‌యార్డు కార్యదర్శి రవికుమార్,సూపర్‌వైజర్ రాఘవేంద్రలతో కలసి చైర్మన్ నర్సా రెడ్డి మాట్లాడారు..కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలోమంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం మండలాల్లో ఉంటున్న పత్తి రైతులు తమ పంటలను ఈ నెల 30వ తేదినపత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.. పత్తి ధర రూ.8060లు ఉంటున్నట్లు చెప్పారు.. కావున పత్తి రైతులు తమగ్రామాలో ్లని రైతు సేవా కేంద్రాల్లో ఈ-క్రాప్ అలాగే సియం యాప్‌ల దా ్వరా వ్యవసాయాధికారిని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అ తరువాత ఈ పాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు.. రైతులు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకోవడం తెలియని వవారు మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర ఆగ్రో ఇండస్ట్రీస్ లో ఉన్న సిసిఐ వారిని సంప్రదిస్తే వారు స్లాట్‌బుకింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు..

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



**కోడుమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ సరిహద్దు పొలాల దగ్గర మంగళవారం ఉదయం కోటకొండ గ్రామానికి చెందిన కమ్మరి దస్తగిరి (38) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితికి చేరుకొని సమీక్షించారు. ఈ మేరకు చనిపోయిన వ్యక్తి కోటకొండ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఆ తరువాత ఈ విషయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో మృతి కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకొన్నారు. భర్త కమ్మరి దస్తగిరి, భార్య వరలక్ష్మిల మధ్య తరుచూ గొడవలు పడుతున్నారన్న విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ గొడవల కారణంగానే తన కొడుకును భార్యనే హత్యచేయించిందని మృతిని తండ్రీ వెంకట్రాముడు ఆరోపిస్తున్నాడు. తన కుమారుని అడ్డుతొలగించు కునేందుకే వరలక్ష్మితో పాటు సోదరులు కలిసి హత్య చేయించిందని బోరున విలపిస్తూ పోలీసులకు విన్నవించాడు. ఏది ఎమైన అనుమానస్పదస్థితిలో మృతి చెందిన దస్తగిరి మృతికి సంబంధించిన వాటి గురించి తండ్రీ వెంకట్రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## అక్షరాస్యత పెంపుకోసం ఉల్లాస్ - అధికారులు



**పగిడ్యాల, అక్టోబరు 28,ప్రభాతవార్త :** 2030నాటికి అందరినీ అక్షరాస్యులుగా చేయడమే ఉల్లాస్ ఉద్దేశ్యమనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ, ఎంఈఓ -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి అనా ్నరు. స్థానిక ఐకెపి కార్యాలయంలో సోమవారం మహిళా, పురుషులైన వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఎపిఎం కళావతి పర్యేవేక్షణలో వయోసులైన నిరక్షరాస్యులైన మహిళలకు పొదుపు సంఘాల వాలంటీర్లు అక్షర్యాసులుగా చేయడంలోబాగంగా అంకెలు, సమాజిక అంశాలు, సమాజంలో జరిగే మోసాలకు గురికాకుండా వుండేందుకు అవగాహన కల్పించడం జరుగుతందన్నారు. అదేవిధంగా ఎపిఓ మద్దిలేటి పర్యవేక్షణ ఆధ్వర్యంలో వాంటీర్లు వమోజులైన పురుషులకు వాలంటీర్లు అక్షరజ్ఞానం , సంఖ్యాజ్ఞానం మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ వాలంటీర్లు చదువురాని అక్షరాస్యలుగా తీర్చిదిద్దడము, బడిమానేసిన వారికి ఓప్ స్కూల్ ద్వారా పాఠశాలల విద్యాను కొనసాగించేందు అవకాశంకల్పించడం జరుగుతుందన్నారు. ఉల్లాస్ ద్వారా ఆర్థిక డిజిటల్ అక్షరాస్యత జీవన నైపుణ్యం వ్యక్తిగత పరిశుభ్రత, మొదలగు అంశాలు నేర్పించడం జరుగుతుందనీ, నిరక్షరాసు ్యలైన వయోజనలైన మహిళలు, పురుషలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రధానలక్ష్యమన్నారు. ఈ అవకాశాన్ని వయోజులైన మహిళలు, పురుషులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎపిఎం కళావతమ్మ వాంటీర్లకు ఉల్లాస్ పుస్తకాలను ఎంపిడిఓ సుమిత్రమ్మచేతులమీదుగా పేస్-1, పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ధృవపత్రాలను అందజేయించారు. నంద్యాల జిల్లా ఉల్లాస్ నుంచి ఫాయజ్, ఏపిఓ మద్దిలేటి, సిసిలు, విఓఎఎస్, ఎంఎంఎస్, ప్రసిడెంటు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

**: వివరించిన ఏవో**



**వెలుగోడు,అక్టోబరు 28,ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ వల్ల రైతులు పంటలను కాపాడుకోవడానికి మొక్కజొన్న పంట కోతలను వాయిదా వేసుకోవాలని, టార్పాలిన్‌లతో ఆరబోసిన ధాన్యాన్ని జాగ్రత్తగా చూచుకోవాలని, వరి పొలాలలో నిల్వ ఉన్న అధిక నీటిని చిన్నచిన్న కాలువల ద్వారా బయటికి తీసి వేయాలని మండల వ్యవసాయశాఖ ఏఓ స్వాతి తెలిపారు. మంగళవారం స్తానిక రైతు సేవా కేంద్రంలో ఆమె రైతుకు పంటలను కాపాడుకోవడానికి పలు సలహాలు సూచనలు చేశారు. కింద పడిన వరి పంటను కట్టలు కట్టుకోవాలి, గింజ గట్టిపడిన వరి పంటపైన మొలకలు రాకుండా 2శాతం ఉప్పు ద్రావణాన్ని స్ప్రేచేయాలి, అలాగే 19.19.19. లేక మల్టీ కెలను పిచికారి చేయడం వలలన పంటబెట్టు నుండి తట్టుకుంటుంధన్నారు.సుడోమోనాస్ మరియు ట్రైకోడెర్మా విరిడి ప్రతి ఒక రైతు సేవా కేంద్రంఓ అందుబాటులో ఉన్నాయని, రైతు సేవా సిబ్బంది ఆయా గ్రామాలలో రైతులకు తగిన జాగ్రత్తలు సూచనలు చేస్తు అందుబాటులో ఉండాలని ఏవో తెలిపారు.

## పప్పు శనగా రైతులను ఆదుకోండి



**ఆలూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పప్పు శనగ రైతులను ఆదుకోవాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శిపి. హానుమంతు, సీనియర్ నాయకులు కేపి నారాయణ స్వామి డిమాడ్ చేశారు. మంగళవారం మనేకుర్తి గ్రామంలో వర్షం వల్ల దెబ్బతిన్న పప్పు శనగ పంట పొలాలను వారి పరిశీలిచారు. భారీ వర్షాలకు ఆలూరు, మొలగవల్లి, హొత్తి బెళగల్, పెద్ద హోతూరు, మనేకుర్తి, మరకట్టు, కురుకుంద, కమ్మరచేడు గ్రామాలలో పెద్ద ఎత్తున ఈ ఏడాది పప్పుప శనగను రైతులు సాగు చేశారని ఎక్కువ దిగుబడి వస్తుందని ఆశపడిన రైతన్నలకు భారీ వర్షాల వల్ల పంట తీవ్రంగా నష్టపోయారన్నారు. రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు యుద్ద ప్రాతిపదికన గ్రామాల్లో పర్యటించి జరిగిన పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. సిపిఎం నాయకులు కృష్ణ, ఈరన్న, పరమేష్‌రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వచ్చే మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెద్దకడబూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొంథా తుఫాన్ తీరం దాటుతుండగా అచ్చే మూడు రోజులు భారీ వర్షాల కురిసే అవకాశం ఉందని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ గీత ప్రియదర్శిని ప్రజలను కోరారు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు మట్టి మిద్యె లలో ఉండకుండా సురక్ష ప్రాంతాల్లో ఉండాలని అవసరమైతేనే బయటకు రావాలని లేకపోతే ఇంట్లోనే సురక్షితంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. భారీ వర్షాల వల్ల రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలన్నారు రెవెన్యూ సిబ్బంది తమ విధులు పట్ల నిర్లక్ష్యం చేయకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు వీఆర్వోలు తమ గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకోవాలన్నారు కాలువలు,చెరువు గట్లు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రమాదాలు జరక్కుండా చూసుకోవాలన్నారు. ఆర్ఐ జెర్మియా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రుద్రవరం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రుద్రవరం మండలంలోని మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షా లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడివో భాగ్యలక్ష్మి సూచించారు. మంగళవారం ఆమె ఆలమూరు గ్రామంలో పర్యటించారు. పంచాయితీ కార్యదర్శి పాములేటి గ్రామంలోని త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ద్యం తదితర అంశాలపై చేస్తున్న పనులు ఆమె పరిశీలించారు. ముఖ్యంగా మట్టిమిద్దెల్లో నివసించేవారిని గుర్తించి వెంటనే వారిని ఖాళీ చేయించారు. ఆలమూరు గ్రామ సమీపంలోని చాగలమర్రి వెళ్లె ప్రధాన రహదారిలో ప్రవహిస్తున్న వాగు వద్ద ప్రమాదసూచికల బోర్డులు ఏర్పాటు చేయించా మన్నారు. భారీవర్షాలు కురుసు ్తన్నందున ప్రజలు ఇళ్ళల్లోనే ఉండాలన్నారు. ఆమె వెంట పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## హాలహర్విలో కంట్రోల్ రూం ఏర్పాటు



**హాలహర్వి, అక్టోబరు 28, ప్రభాతవార్త;** మొంథా తుఫాన్ వల్ల మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మొంథా తుఫాన్ ముంచుకొస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం కురుస్తున్న సమయంలో ఎవరూ బయటకు రాకూడదని తెలిపారు. మొంథా తుఫాన్‌ను దృష్టిలో ఉంచుకుని హాలహర్విలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొంథా తుఫాన్ మరో రెండు రోజుల పాటు కొనసాగుతోందని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 9182918408 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఆర్ఎస్ డీటీ బ్రహ్మయ్య, మండల సర్వేయర్ మంజులభార్గవి, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## తుఫాన్ బాదితులకు సహాయం చేయడములో టిడిపి కార్యకర్తలు ముందుండాలి



**నంద్యాల, అక్టోబరు 28, ప్రభాతవార్తప్రతినిది :** రాష్ట్రాన్ని అతలాకుతలము చేస్తున్న మొంథా తుపాన్ వల్ల ఇబ్బందులు పడుతున్న బాదితులకు తెలుగు దేశం కార్యకర్తలు అండగా నిలబడి సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి యన్‌యండిఫిరోజ్ పిలుపు నిచ్చారు. మంగళవాంము అయన మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి మొంథా తుపాన్ ప్రజలను ఎంతో ఇబ్బందులు పెడుతున్నదని దానిని ఎదుర్కొవడానికి ప్రతి కార్యకర్త ముందుడాలని అయన కోరారు.వచ్చే రెండు రోజులు కూడాతుఫాన్ మరింత ఉగ్రరూపము దాల్చుతుందని కావున ప్రతి కార్యకర్త దగ్గరుండి బాదితులకు సహాయం చేయాలని కోరారు.

## అయోడిన్ లోపం థైరాయిడ్‌కు దారి



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల వారోత్స వాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ మంగళవారం ప్రోగ్రాం అధికారులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరంలో అయోడిన్ లోపం వలన థైరాయిడ్, మెడవాపు వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. అయోడిన్ ఉన్న ఉప్పును గాలి చొరబడని మూతల డబ్బాలలో నిల్వ చేయాలని సూచించారు. అయోడిన్ శారీరక, మానసిక వృద్ధికి అవసరమని, గర్భిణులు అయోడిన్ ఉన్న ఆహారాన్ని తప్పక తీసుకోవాలని చెప్పారు. థైరాయిడ్ మాత్రను ప్రతిరోజూ క్రమం తప్పక తీసుకోవాలని, మాత్ర వేసుకున్న తర్వాత 30 నిమిషాల పాటు ఆహారం, టీ, కాఫీ తీసుకోవద్దని సూచించారు. క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ముల్లంగి, సోయాబీన్స్ వంటి ఆహారాలను తగ్గించాలన్నారు. డాక్టర్ ఉమా, డాక్టర్ మహేశ్వరప్రసాద్, డాక్టర్ రఘు, అరుణ, సుధాకర్, ఎస్. ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తిక శుద్ధ ద్వాదశి వేడుకలను విజయవంతం చేద్దాం



**కోడుమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** వచ్చే నెల 2వ తేదిన జరిగే కార్తిక శుద్ధ ద్వాదశి వేడుకలను విజయవంతం చేద్దామని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మప్రచార మండలి సభ్యులు, కోడుమూరు శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం కోడుమూరు మండలం వర్కూరు శ్రీ రాముల దేవాలయంలో మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు ఎస్సీ కాలనీలల్లో కార్తిక శుద్ద ద్వాదశి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. వర్కూరులో కర్నూలు జిల్లా శాఖ నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి,ఆయా దేవాలయ కమిటి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. సత్యవంతుడు మాలదాసరి తన సత్యనిష్ట ద్వారా శ్రీమహావిష్ణువు ఏ విధంగా సేవించి విష్ణుపదం పొందాడో తెలుపుట కొరకు హరిదాసులను ప్రొత్స హించుటకై తిరుమలు తిరుపతి దేవస్థానం ఉమ్మడి రాష్ట్రం అంతా నవంబర్ 2వ తేదిన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం ధర్మకర్త చిన్నఐలు,తోటన్న,ఎం.పక్కీరయ్య,మధనశేఖర్,కోడుమూరు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి సభ్యులు దామోదర్,వెంకటస్వామి ఆచారి,రామక్రిష్ణ,గంగాధర్ ఆచారి, మధుసూదన్, ఆర్వేటి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురై మహిళ మృతి



**కౌతాళం, అక్టోబరు28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎస్సీ కాలనీకి చెందిన సంకబేరి భీమమ్మ సోమవారం పాముకాటుకు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న కౌతాళం సింగిల్‌విండో డైరెక్టర్, టీడీపీ కౌతాళం మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, టౌన్ అధ్యక్షులు డాకట్ర్ నీలి రాజానంద్, సీనియర్ నాయకులు సులేకేరి గిరి తదితరులు బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. సంకబేరి భీమమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి నబి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు నరసప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంరక్షణే తమ బాధ్యత



**రుద్రవరం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడకుండా వారి సంరక్షణే తమ బాధ్యత అని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని మట్టిమిద్దెలలో నివసించేవారిని గుర్తించి వారిని సురక్షితమైన నివాసాలకు తరలించారు. రుద్రవరం నుండి శిరివెళ్లకు వెళ్లెదారిలో వాగుల పరిశీలించి వాగుల వల్ల ప్రమాదసూచికలు ఏర్పాటుచేసే అటువైపు వెళ్లె రైతులను, ప్రయాణికులను వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బందులు పడితే తమకు సమాచారం అందించాలన్నారు. ఏవరైనా వాగులుదాటే ప్రయత ్నం చేసి తమ జీవితాలను నాశనం చేసుకునే పరిస్థితి తీసుకువద్దన్నారు. ఈయన వెంట విఆర్వో సంజీవరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పత్తిని రైతు సేవా కేంద్రాల ద్వారా సి.ఎం.ఏ.పి.పి. లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




**కర్నూలు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కల్లూరు మండలంలోని గ్రామాల్లో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా పంటలకు ఎటువంటి నష్టం జరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మీ సూచిం చారు. ఆమెతో పాటు డ్రాట్ సెంటర్ సైంటిస్ట్ డా.పి.సుజాతమ్మ, ఎ.డి.ఎ ఎన్. సాలు రెడ్డి పాల్గొని రైతులతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ వర్షాల ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పత్తి పంటల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా వెంటనే తొలగించాలని, అలాగే కాయకుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులు తమ పత్తిని రైతు సేవా కేంద్రాల ద్వారా సి.ఏం. ఏ.పి.పి. లో రిజిస్ట్రేషన్ చేసుకుని, కపాస్ యాప్ ద్వారా కేటాయించిన తేదీల్లో పత్తిని మిల్లుకు తీసుకురావాలని, అలాగే పత్తి తడి మాయిశ్చర్ స్థాయి 8 నుండి 12 శాతం లోపే ఉండాలని తెలిపారు. అనుమతులు లేకుండా పత్తి సాగు చేస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**కర్నూలు విద్య, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు సైబర్ నేరాల పట ్ల చాల అప్రమత్తంగా ఉండాలని క్లస్టర్ యూనివర్ ్శటి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. మంగళవారం కర్నూలు పట్టణ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో శక్తియాప్‌పై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మాయిలకు సంబంధించిన ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల తోను, అధ్యాపకులతోను చెప్పాలని ఇందువల్ల మోసపోకుండా ఉంటారన్నారు. కర్నూలు సబ్ డివిజన్ శక్తిటీమ్ వన్‌స్టాఫ్ సెంటర్ పిఎఫ్ అఫీసర్ జి శ్రీనివాస్ మాట్లా ్డుతూ అమ్మాయిలు, మహిళల రక్షణ నిమిత్తం అమల్లో ఉన్న ఫోస్కో చట్టాలు వన్ స్టాఫ్ ఫ్రీ షెల్టర్ తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కానిస్టేబుల్ మద్దిలేటి మాట్లాడుతూ సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, రిలేషన్‌షిఫ్ తదితర విషయాలపై మోసపోకుండా ఎలా ఉండాలనే విషయాలను వివరించారు.విద్యార్థిని విద్యార్థులకు డయల్ 112, 181, చైల్డ్ మ్యారేజస్ 1098, సైబర్ క్రైం 1930, వాట్సాప్ నం.7993485111 వాటిపై అవగాహన కల్పిస్తు కాల్‌చేసిన మెసెజ్ చేసినా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ అఫీసర్ డి శ్రీనివాసులు మాట్లాడుతూ శక్తియాప్ యొక్క ప్రయోజనాలు, అపదసమయంలో ఎలా వినియోగించాలి, ఎలా రక్షణ పొందాలో ప్రాక్టికల్‌గా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జె హేమంత్, డా.నాగన్న, డా.ఫక్రున్నిసా బేగం, డా.వి వింధ్యవాసినిదేవి,డా.సోమశేఖర్, డా.కామల్లీ నాయక్, డా.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు.. ఎస్ ఐ



**మహానంది, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రారంభంతో కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం మహానంది మండలం ఎంసి ఫారం గ్రామ సమీపంలోని పాలేరు వాగును పరిశీలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు ఎవ్వరు రావద్దని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు కాల్ చేయాలని కోరారు.

## మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గడివేముల, అక్టోబరు 28, ప్రభాతవార్త;** మొంథా తుఫాన్ పట్ల పాడి రైతులు, గొర్రెలు, మేకల యజమానులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి సాయిహరిణి సూచించారు. ఈ మేరకు ఆమె రైతులు, పశువుల యజమానులకు పలు సూచనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ తీవ్ర వర్షాల కారణంగా పశువులు, జీవాలను బయటకు వదలకపోవడం శ్రేయస్కరమన్నారు. పిడుగుపాటు నుంచి పశువులను సంరక్షించుకోవాలన్నారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, చెరువులు, కుంటలు నందులు వంటి నీటి వనరుల నుంచి దూరంగా ఉంచాలన్నారు. కొండ ప్రాంతాల్లోని ఆవులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులు అనారోగ్యానికి గురైతే తమకు సమాచారం అందించాలన్నారు. పశువైద్య సిబ్బంది ఉన్నారు.

## దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనకు తరలిరండి



**హొళగుంద, అక్టోబరు28, ప్రభాతవార్త;** నవంబర్ 1వ తేదీన హలో మాదిగ-ఛలో హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర ్శన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పెద్ద ఎత్తున దళితులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కెంచప్ప, ఎంఎస్పీ మంలాధ్యక్షులు దేవప్ప, ఆలూరు నియోజకవర్గ కో ఇన్‌చార్జి మల్లికార్జున, ఎంఎస్పీ జిల్లా నాయకులు పక్కిరప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హొళగుందలో మంగళవారం వారు మాట్లాడుతూ దళితులు హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేష్, బసప్ప, శేషగిరి, ఈరన్న, దేవేంద్ర, నగేష్, మంగన్న, మల్లి, కల్లప్ప, మూర్తుంజయ, మల్లేష్, జయరాం పాల్గొన్నారు.


## నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయాం

**- టాటా ప్రోడక్ట్ డీలర్‌పై చర్యలు తీసుకోండి**



**దేవనకొండ, అక్టోబరు 28, ప్రభాతవార్త;** నకిలీ పత్తి వితనాలతో తాము తీవ్రంగా నష్టపోయామని మండల పరిదిధలోని తెర్నెకల్ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి(ఏఓ) ఉషారాణికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు మనోహర్, బడేసావలి, చిన్నలింగన్న తదితరులు మాట్లాడుతూ దేవనకొండలోని ఎస్‌కేఎస్ హైబ్రిడ్ సీడ్స్ దుకాణంలో టాటా ప్రోడక్ట్‌కు చెందిన అతీష్ హైబ్రిడ్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి గ్రామంలో పలువురు రైతులు 300 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేశారన్నారు. అయితే పత్తి మొక్క ఏపుగా పెరిగి 40 నుంచి 60 కాయలు కాసిందని, తీరా పత్తి తీత తీసే సమయంలో గొగ్గి పగిలి ఎకరాకు కేవలం 3 నుంచి 4 క్వింటాళ్లు మాత్రమే పంట దిగుబడి వచ్చిందన్నారు. దిగుబడి తగ్గడంతో పంట కోసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకుని, నష్టపోయిన రైతులను టాటా ప్రోడక్ట్ కంపెనీ నుంచి పరిహారం అందించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులు మూతవేసిన ఎస్‌కేఎస్ దుకాణం ముందు ఆందోళన నిర్వహించారు.


## నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కొత్తపల్లె, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కాపుదశలో ఉన్న వరి పంటల్లో వర్షపునీరు నిల్వవుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త వెంకటరమణమ్మ రైతులకు సూచించారు. మంగళవారం శాస్త్రవేత్తల బృందం కొత్తపల్లె మండలంలోని నందికుంట, గువ్వలకుంట్ల, వీరాపురం, కొత్తపల్లె గ్రామాల్లో సాగుచేసిన వరి పంటలను పరిశీలించారు. వరి పంటలు దెబ్బతిన్నకుండ జాగ్రత్తలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. శాస్త్రవేత్తలు మల్లీశ్వర్‌రెడ్డి, బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఇండిస్ట్రియల్ విజిట్

**ఆలూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :**




ఏపి మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ఆలూరు విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఐటి విద్యార్థులకు నిర్వహించిన పారిశ్రామిక పర్యటన కార్యక్రమం మంగళవారం విజయవంతంగా పూర్తి అయింది. 9,10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఆదోని లోని ఆర్‌పిసి కంప్యూటర్ ఎడ్యుకేషనల్ సంస్థనుసందర్శించికంప్యూటర్ టెక్నాలజీ మరియు వివిధ సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ సంధర్భంగా సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఉన్న అవకాశాలను మరియు వృత్తి అవకాశాల గురించి వివరించారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పట్ల ఆసక్తి పెంపొంధిండమే లక్ష్యమని స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఎం.వీరేష్ తెలిపారు. అధ్యాపకులు మంజుల, బాలకృష్ణ, కల్పన ఒకేషనల్ ఐటీ టీచర్ ప్రకాష్, శివ పాల్గొన్నారు.

# కుండ పోత.. వర్షం..!

**: ఇళ్లకే పరిమితం అయిన జనం**
**: నేల కొరిగిన వరి పంట**
**: పలురహదారుల్లో రాక పోకలు బంద్**
**: గస్తీ తిరిగిన కమీషనరు**





నంద్యాల అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి

మొంథా తుపాన్ ప్రబావము నంద్యాల జిల్లా వనికిస్తుంది ఉదయము నుండి ఎడతేరిపి లేకుండా కుండ పోతగా వర్షము కురుస్తుంది. ఈదురు గాలుకుజిల్లా వ్యిప్తంగా సాగు చేసిన వరి పంట నేలకు ఒరిగి బారీ నష్టము వాటిల్లింది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా కుండ పోత గా వర్షము పడుతుండ ముతో పలు రహదారుల్లో రాక పోకలు బంద్ అయ్యాయి. ముఖ్యంగా బనగానపల్లె నంద్యాల వైపు టంగుటూరు మీదుగా రాకపోకలు నిలిచి పోయాయి, అలాగే కోవెలకుంట్ల లింగాల వల్లంపడు మీదుగా వెళ్ల వాహనాలు రద్దు చేశారు. అలాగే మాయలూరు వద్ద ఉన్న చెరువు వద్ద ప్రవేటు బస్సు అదపు తప్పడముతో అక్కడ అందులో ఉన్న ప్రయాణికులకు బయటకు తీయడానికి జనం నానాఅవస్థలు పడ్డారు. అలాగే బనగానపల్లెనుండి తాడపత్రికి వెళ్ల అర్టిసి బస్సు లారీనీ డీకొనడముతో ఒక్కరు మృతిచెందగా 20మంది గాయాలు కావడముజరిగింది. ఈదురు గాలులకు జనము ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నంద్యాల పట్టణంలో మున్సు పల్ కమీషనరు శేషన్న పట్టణం అంతా వర్షములోనే తిరుగుతూ ఎక్కడిక్కడ అగిని మురుకు నీటి క్లియన్ చేస్తుకనిపించడము విశేషము. ఈ వర్షము మరో రెండు రోజులు ఉంటుందని జిల్లా సర్వోన్నతాదికారి కలెక్టరు రాజకుమారి ప్రకటించడము జనం బీతిళ్లుతున్నారు. ఉదయం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తుండ ముతో జనము నిత్యావసర వస్తువులు తెచ్చుకోవ డానిక కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈరాత్రికి తీరముదాటే సమయంలో వర్షము ఇంకా అదికముగా కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న తరుణంలో జనము భయం గుపెట్లో ఉంటున్నారు. అలాగే సోమవారము నుండే లోతట్టు ప్రాంతాలను అదికారులు అలర్టు చేయడము తో ఒక్కింత మేలు చేకూరింది. ఒక్క అవుకు సంఘటన తప్ప జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు జరుగు లేదు. మొత్తం మీద మొంథాతుపాన్ దెబ్బకు జనము వనికి పోతున్నారు.



# ఆర్డీయస్‌ను సందర్శించిన.. సిఐ, ఎస్ఐలు

**- వర్షాలపై అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ..**



**కోసిగి, అక్టోబరు 28, ప్రభావార్త**

రాష్ట్రంలో కురుస్తున్న మొంథా తుఫాన్ వర్షాలకు సంబందించి కోసిగి మండలంలో మూడు రాష్ట్రాల మద్య పారుతున్న ఆర్డీయస్‌ను కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంతరెడ్డిలు మంగళవారం సందర్శించారు..తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం ఉదృత్తంగా ఉండడంతో ఆర్డీయస్ ఆనకట్టపైకి ఎక్కి నీరు పారుతోంది..ఆ ప్రాంతంలో పహారా కాస్తున్న తలారులతో సిఐ మంజునాథ్ మాట్లాడారు. నదిలోకి ఎవరు వెళ్లరాదని సూచించారు.. అనంతరం నదీతీర గ్రామాలైన సాతనూరు, తుమ్మిగనూరు గ్రామాలలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలతో కలసి సిఐ, ఎస్ఐలు మాట్లాడారు..ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు సంబందించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా బయటకు రాకూడదని విద్యుత్ స్థంబాలను తాకరాదని, నీరు నిల్వ ఉన్న గుంతల్లో దిగరాదని సూచించారు.. ముఖ్యంగా నదిలో నీరు జోరుగా పారుతున్నందున్న ప్రజలు ఎవ్వరు కూడా ఆర్డీయస్ వద్దకు వెళ్లరాదని, అలాగే నదిలో చేపలు పట్టడానికి కూడా పోరాదని సూచనలు చేసారు.. నది చెంతనే సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..అనంతరం గ్రామ పెద్దల ద్వారా అన్ని విషయాలను తెలుసుకుని అప్రమత్తంగా మెలగాలని కోరారు..



## ప్రమాదం బాధకరం

**- మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి**

**అవుకు రూరల్, అక్టోబరు 28, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లా అవుకు రిజర్వాయర్ సమీపాన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందడం, పలువురికి గాయాలు కావడం తనను తీవ్రంగా కలిచివేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అన్నారు. ముంబై పర్యటనలో ఉన్న మంత్రి విషయం తెలుసుకొని జిల్లా కలెక్టర్‌తో అధికార యంత్రాంగంతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అదేశాలు జారీచేశారు. ప్రమాదంలో మృతిచెందిన మహిళకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## మంత్రిని కలిసిన ఆది గుడిసె కృష్ణమ్మ.



**ఆదోని అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆది గుడిసె కృష్ణమ్మ మంగళవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆదోని అభివృద్ధి సంబంధించి పాలు అంశాలపై మాట్లాడడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతే కొల్లారు మధు.భీమేష్ పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలవాలి -ఎమ్మెల్యే

**- సమావేశానికి దుమ్మాకొట్టిన అధికారులు షోకాజ్‌నోటీసులు**
**- కోట్లాది రూపాయలతో మండలంలో అభివృద్ధి పనులు**





**నందికొట్కూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలవాలన్నదే తన ధ్యేయమని అందులో భాగంగానే మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రూ.4.50 కోట్లతో సిసి రోడ్లు, పైపులైన్‌కు ప్రతి పాదనలు పంపామని, కోనేటమ్మపల్లి నుండి ర్యాలంపాడు వరకు రూ.1.50కోట్లతో మెటల్ రోడ్డు, రూ.2 కోట్లతో కొణిదేల గ్రామంలో మౌళిక సదుపాయలు కల్పించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రతిపాదనలు పెట్టామని, రూ.80 లక్షలతో అల్లూరు గ్రామంలో నీటికి పైపులైన్‌కు ప్రతిపాదనలు, అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటు స్థలం పరిశీలన చేయాలని తహసిల్దార్‌ను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఐటిఐ, కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని తహసిల్దార్‌కు సూచించారు. గ్రామాలకు తగినంత నిధులు వస్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శిలు సరిగా స్పంధించడంలేదని దీంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలో జాప్యం జరగుతున్నదన్నారు. ప్రజా సమస్యలపై జరిగే సమావేశానికి అధికారులు దుమ్మాకొట్టడంపై ఎమ్మెల్యే ఆగ్రహాం వ్యక్తం చేస్తు వెంటనే వారికి షోకాజ్‌నోటీసు ఇవ్వాలని ఎం.పి.డి.ఓ.కు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హారిసర్వోత్తమరెడ్డి, ఎం.పి.టి.సి.లు, సర్పంచులు, జడ్పీటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

## ఉల్లిరైతుల్లో కలవరం

**కొత్తపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్తః**

మొంథా తుఫాన్‌లో ఉల్లిపంట దెబ్బతింటున్నాయని రైతులు కలవరం చెందుతున్నారు. కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో 200 ఎకరాలకు పైగా ఉల్లి పంటను సాగుచేశారు. ఉల్లిపంటలో నీరు నిలిచి ఉల్లిగడ్డలు కుళ్లిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.90 వేలు పెట్టుబడి పెట్టామని నష్టమే మిగుతుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## కోడుమూరు బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కోడుమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త ః**



స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనంను అందించడంతో పాటు మెను ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయలను కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవిలను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పాఠశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో అధ్యాపకులు భోదనలు ఏ విధంగా ఉన్నాయని, పదవతరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావాలని కలెక్టర్ విదా ్యర్థులకు సూచించారు. ఆ తరువాత కలెక్టర్ పాఠశాల అద్యాపకులను పాఠశాల పరిసి ్థతులను అడిగితెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాద్యాయులు,అద్యాపకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ డి.ఎం.ఎఫ్ నిధుల కింద లక్ష రూపాయలను మంజూరు చేయిస్తానని, వాటితో నీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని తెలియజేశారు.

## ఇంటరాక్షన్ పేరుతో ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

**ర్యాగింగ్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్...**




**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని సమాజానికి ఎంతో సేవ చేయాల్సి ఉందని ఇంట్రరాక్షన్ పేరుతో జూనియర్ విద్యార్థులని ఇబ్బందుల గురి చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని మొదటి సం..వైద్య విద్యార్థులకు సీనియర్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ విద్యలో చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని తమ కెరీర్ గురించి ఆలోచించాలని సూచించారు. ఎంతో ప్రతిభగల విద్యార్థులకే వైద్య విద్యలో ప్రవేశం దొరుకుతుందని అంతటి కష్టాన్ని సాధించిన మీరు చిన్న విషయాలకు కృంగిపోవడం, బాధపడడం, ఎక్కువగా స్పందించడం చేయవద్దని మీ లక్ష్యం వైద్య విద్య పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు చేరడం అని అది మరవ వద్దని అనంతరం ఇటు తల్లిదండ్రులకు సమాజానికి సేవ చేయాలని అంతవరకు విశ్రమించవద్దని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కర్నూలు మెడికల్ కాలేజీకి మంచి పేరు ఉందని ఆ రేపుటేషన్ చెడగొట్టవద్దని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ తర్వాత వైద్య విద్యలో ప్రవేశించడం ఇది మంచి వయస్సు అని ఈ వయస్సు లో ఆల్కహాల్, పాన్ పరాగ్, గుట్కా, మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లకు, ప్రలోభాలకు గురి కావద్దని మీ లక్ష్యాలను మరవవద్దని సూచించారు. వైద్యులకు సమాజంలో గౌరవ స్థానం ఉందని సమాజానికి మీరు సూచిక గా ఉండాలని విద్యార్థులు రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. వైద్య విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏవైనా సమస్యలు ఏర్పడితే మీ కాలేజీ స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు వివిధ స్థాయిల్లో సపోర్ట్ చేయడానికి అధికారులు ఉన్నారని విద్యార్థులు నేరుగా తనకు కూడా కంప్లైంట్ చేయొచ్చని సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో మూడో వ్యక్తికి తెలియకుండా మీ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కేఎంసి ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థిని కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని మీ కుటుంబంలో మీ తమ్ముళ్లను చెల్లెలను ఎలా చూసుకుంటారో ఇక్కడ కూడా అలానే మద్దతు ఇవ్వాలని, అనవసరంగా విద్యార్థి దశలో సమస్యలు కొని తెచ్చుకోవద్దని ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ర్యాగింగ్ విషయంలో ఎటువంటి ఉపేక్షలు ఉండవని కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి సమస్య అయినా మెంటార్స్ కు గాని, హాస్టల్ వార్డెన్ కు గాని నేరుగా తనుకే గాని లేదా ఏదో ఒక మార్గం లో సమాచారం అందిస్తే తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ.డి.ఎం.ఈ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్యను ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆ చాలెంజ్ పూర్తయ్యేంతవరకు చిన్న చిన్న ఆటుపోట్లను లెక్కచేయొద్దని వైద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అది మరవరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక దేవి, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేషయ్య, కాలేజి లోని వివిధ విభాగాల అధిపతులు, జూనియర్, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో వాహనదారులను బయపెడుతున్న మొంథా తుపాన్..!

**: భారీ తుపానుతో ఘాట్ రోడ్డు ప్రయాణం వాహనదారులకు భద్రమేనా**
**: ఈదురు గాలులు, కొండచర్యలు ఇరిగిపడే ప్రమాదం ఉందా..**
**: శ్రీశైలం, అమరావతి, విజయవాడ, గుంటూరు ఈమార్గం మీదనే ప్రయాణం**
**: భారీ వాహనాలను నడపవద్దంటూ అధికారులు ఆదేశాలు**
**: ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేసిన అధికార యంత్రాంగం**





**ఆత్మకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాన్ హెచ్చరికలతో వాహనదారులకు, ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం చేసి భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని అత్యావసర పరిస్థితులోనే బయటికి రావాలని అధికారులు ఓ వైపు ప్రజలకు చూసిస్తునే ఉన్నారు. ఈ నేపధ్యంలోనే ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్‌టిసి బస్సులో వివిద రకాల వాహనాలలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా ప్రమాద హెచ్చరికలను దృష్టిలో ఉంచుకోని ప్రమాదం ఉన్న ప్రాంతాలు వాగులు, వంకలు, ఉప్పొంగే ప్రదేశాలలో ఆర్‌టిసి బస్సులు నడపాలేమని తేల్చిచెప్పిన ఆశాఖ అధికారులు అని చెప్పవచ్చు. కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లే భక్తాదులకు ఘాట్‌రోడ్డులో మరో ప్రమాదం హెచ్చరిక పొంచి ఉందా అనే విషయం తెలియాల్సి ఉంది. ఘాట్‌రోడ్డు ప్రయాణం రాత్రివేళ సమయంలో సురక్షితంగానే తమ గమ్యస్థానాలు చేరుకుంటారా లేక ఈ చిన్న వాహనం నిలిచిన ఘాట్‌రోడ్డులో గంటల తరబడి భారీ వర్షంలోనే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఎడతెరపి లేని భారీ వర్షాలతో ఘాట్ రోడ్డులో రోడ్డుపై వరదలా వర్షపునీరు ప్రవహిస్తు ప్రమాదాలను సూచికలు తెలియజేస్తునే ఉంది. నల్లమల అటవీ ప్రాంతంలోని ఘాట్ రోడ్డులో ఈదురు గాలులు, కొండ చర్యలు విరిగిపడే ప్రమాదం పోంచి ఉందని చెప్పవచ్చు. మహనగరాలకు రాయలసీమ ముఖద్వారం కర్నూలు, నంద్యాల, ఆత్మకూరు తోపాటు శ్రీశైలం, గుంటూరు, విజయవాడ, అమరావతితో తెలంగాణ, కర్నాటక, మహరాష్ట్రకు చెందిన వాహనదారులు ఈ ఘాట్ రోడ్డులోనే ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుంది. మొంథా తుపాన్‌తో అప్రమత్తమైన అధికార యంత్రాంగం ఘాట్‌రోడ్డులో భారీ వాహనాలు వెళ్లవద్దని సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది. నల్లమలలో ఘాట్ రోడ్డులో అత్యంత ప్రమాదకరమైన హెచ్చరిక ఉంటుందా...? లేక భారీ వర్షంలోనే వాహనాల ద్వారా మల్లికార్జున బ్రహ్మరాంభికదేవి శివభక్తులు కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలకు వెళ్తారా ప్రయాణికులు ఆర్‌టిసి బస్సుల సౌకర్యం లేకపోతే ప్రవేట్ వాహనాలలో తరలి వెళ్తారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఘాట్ రోడ్డులో వాగులు, వంకలు, కొండ మద్యల నుంచి పారే చిన్నపాటి జలపాతాలు ఈ రోడ్డుపైనే ప్రవహించాల్సి ఉంటుంది. గత 3నెలల క్రితం భారీ వర్షాల నేపధ్యంలో ఘాట్‌రోడ్డులో ప్రమాద హెచ్చరికలతో ప్రయాణం కొనసాగించారు. వాహనదారులకు ఏదైనా ఒకచిన్న ఆటంకం కలుగుతే గంటల తరబడి కీలోమీటరుల పోడవునా ట్రాపిక్ జామ్ అంతరాయం కలిగించిన సందర్బాలు ఎన్నో ఉన్నాయి. గత నాలుగు రోజుల నుంచి రాష్ట్రంలో భారీ తుపాను హెచ్చరికలతో విస్తారంగా పడుతున్న వర్షాలను దృష్టిలో ఉంచుకోని వాహనదారులు వర్షాలు తగ్గుముఖం పటేంత వరకు తమ సొంత గ్రామాలలోనే ఉండే విదంగా చొరవ తీసుకోవాలని అధికార యంత్రాంగం ప్రజలకు ఇదివరకే అప్రమత్తం చేస్తున్నారు. ఆత్మకూరు - దోర్నాల వెళ్లే జాతీయ రహాదారి సమీపంలో సంజీవనగర్ తాండ దగ్గర సిద్దాపురం చెరువు ఉప్పొంగడంతో భారీ వర్షాల నేపధ్యంలో మంగళవారం సిద్దాపురం చెరువు అలుగు మళ్లీ పొంగి పారడంతో జాతీయ రహదారిపై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండడం వాహనదారులకు ఈ ప్రదేశం ప్రమాద హెచ్చరికగా నిలచిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నపటికి నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాద హెచ్చరికలను దృష్టిలో ఉంచుకోని వాహనదారులు నెమ్మదిగా తమ ప్రయాణం ముందుకు కొనసాగించే విదంగా వాహనాలను నడుపుకుంటూ వెళ్లాలి. లేకపోతే రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపునీటిని గమనించలేకపోతే ఏక్షణమైన ప్రమాదం జరిగే హెచ్చరికలు ఘాట్‌రోడ్డులో మెండుగా కనిపిస్తున్నాయి.



## రోడ్డు ప్రమాదములో మృతి చెందిన కుటుంబానికి మంత్రి ప్రగాడా సానుబూతి

**నంద్యాల, అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల జిల్లా అవుకు రిజర్వాయరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదములో మృతి చెందిన మహిళ కుటుంబానికి రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తన ప్రగాడ సానుబూతిని తెలిపారు. ముంబైయ్ పర్యటనలో ఉన్న మంత్రి బిసి ప్రమాద వార్త వివని తీవ్ర కలత చెందారు. లారీ బస్సు ఎదురెదురుగా డీకోనడముతో ఒక మహిళ మృతిచెందగా 20మంది తీవ్ర గాయాలు పాలు కావడము చాలా బాదను కలిగిస్తుందని అయన అయన్నారు. క్షత గాత్రులను అవుకు ప్రభుత్వ అసుపత్రికి తరలించి వైద్యము అందించాలని అదికారులకు మంత్రి అదేశాలు జారీ చేయడము అక్కడున్న అదికారులు, టిడిపి కార్యకర్తలు వారిని ప్రభుత్వం అసుపత్రికి తరలించి వైద్యము అందించారు. రోడ్డు ప్రమాదము విషయాన్ని ముంబైయ్ నుండే జిల్లా కలెక్టరు రాజకుమారితో మాట్లాడి సహాయ చర్యలు చేపట్టాలని అదేశాలు జారీ చేశారు.అలాగే ప్రమాద సంఘటనకు గల కారణాలు తెలుసుకోవాలని పోలీసులకు అదేశాలు చేశారు. అలాగే బాదిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అయన చెప్పారు.

## మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఎవరినీ వదలం...

**- కార్యకర్తలే నా అండ... నా రక్షణ**
**- అభివృద్ధికి మేము ఎప్పుడూ అడ్డుపడం**
**- ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీపీ విజయం ఖాయం**
**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు28, ప్రభాతవార్త;**

మంత్రాలయం నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడితే వదలమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హెచ్చరించారు. మంగళశారం మండలకేంద్రమైన మంత్రాలయంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి, కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ భీమయ్య ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడారు. పేదవారికి ఉచితంగా మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో రెండేళ్లలో 17 మెడికల్ కాలేజీలను జగన్‌మోహన్‌రెడ్డి నిర్మించార న్నారు. మా అన్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, తనను పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని సంప్రదించినప్పుడు ఆదోనిలోనే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. పథకాలు మనవి, ప్రచారం బాబుదని, జగన్‌మోహన్‌రెడ్డికిప్రపచారం తక్కువ మంచి చేయడం ఎక్కువ అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పని తక్కువ ప్రచారం ఎక్కువ చేస్తున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీపీ విజయం ఖాయమని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తనకు మంత్రి పదవి తప్పకుండా ఇస్తారని, నియోజకవర్గంతోపాటు జిల్లాను అభివృద్ధి చేసి చూపుతామన్నారు. నీ తండ్రికి ఆ రోజుల్లో నేను, మా జగన్‌మోహన్‌రెడ్డి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఇవ్వడంతోనే ఈ రోజు నీకు ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృథ్ధి చేస్తానంటే మేము ఎప్పుడూ అడ్డుపడమన్నారు. మోడీ పర్యటనలో ఎక్కడ కూడా జగన మోహన్‌రెడ్డి గురించి విమర్శించలేదన్నారు. మోడీకి కూడా జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పడని తెలుసు అన్నారు. అనంతరం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు నిరసిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా తనవంతు మద్దతు తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు దశరథరెడ్డి, అడ్వకేట్ గురుస్వామి, జనార్ధన్‌రెడ్డి, బొంబాయి శివ, వెంకటేష్‌శెట్టి, సూగూరు గోపీస్వామి, వైస్ ఎంపీపీ పులకుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, వార్డుమెంబర్ వీరారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ఆస్పరి, అక్టోబరు 28,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పనులను మంగళవారం జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖ్వామన్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రీ సర్వేను పగడ్బంధిగా నిర్వహించాలని, గ్రామాలలో ఏ విధంగా రీ సర్వే జరుగుతున్నదని తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ భీఈమేష్, మండల సర్వేయర్ శ్రీనువాసులును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలుపులిశేఖర్, బలరాముడు, రీ సర్వే టీం పాల్గొన్నారు.